
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం
10 ఫిబ్రవరి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు




## ఈపూరులో అవినీతి
# వెలుగు..!

ఈ పూరు మండలం వెలుగు ప్రాజెక్టులో అవినీతి మూడు పూలు, ఆరు కాయలుగా "వెలుగుతోంది". ఒక రకంగా చూస్తే పల్నాడు జిల్లాలో అమరావతి, అచ్చంపేట మండలాల్లో కూడా ఈ అవినీతి వెలుగు విపరీతంగా ప్రసరిస్తోంది. వివో దగ్గర నుండి సి సి ,వరకు ఏపీ ఎం వరకు అక్రమార్కులు గా మారి గ్రూపు సభ్యుల సొమ్మును కాజేస్తున్నారు. వీరు అక్రమాలకు అడ్డుకట్ట లేకుండా పోయింది. వీళ్ళు చెప్పిందే వేదం. లంచాలతో చేతులు తడిపిన గ్రూపు లకు. ఓల్డ్ ఇప్పిస్తూ జిల్లాస్థాయి అధికారులను కూడా బురిడీ కొట్టిస్తున్నారు. బాధ్యతగల ఈ అధికారులు ఫోన్లు లిఫ్ట్ చేయరు. సమాధానం చెప్పరు. కాసుల యావే తప్ప రెండో ఆలోచన వీరికి లేదు. ఈపూరు వెనుకబడిన మండలం కావడంతో నిరక్షరాస్యులైన సభ్యులు ఎక్కువమంది గ్రూపులుగా ఏర్పడటంతో వీరిని దగా చేస్తున్నట్లు తెలుస్తోంది. సక్రమంగా రికవరీ లేని. గ్రూపులకు కూడా లంచాలు తీసుకొని రుణాలు ఇప్పిస్తున్నారు. ఈపూరు మండలంలో సుమారు రూ. 75 లక్షలు రికవరీ కావాల్సి ఉందని చెబుతున్నారు. లంచాలకు మరిగిన ఇక్కడి అధికారులు రికవరీలపై దృష్టి కూడా పెట్టడం లేదు. ఎక్కువ లంచాలు ఇచ్చిన వారికే ప్రాధాన్యత ఇవ్వడం వల్లే రికవరీలు మందగించి శ్రీనిధి పథకం నీరుగారిపోతోందని విమర్శలు వస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం జిల్లా స్థాయిలో. ఒక అధికారిపై సస్పెన్షన్ వేటు వేసినట్లు సమాచారం. లోతైన విచారణ జరిపితే వెలుగులో మరికొంతమంది దొంగల ముఖాలు వెలుగు చూసే అవకాశం ఉందంటున్నారు...

**- ఈపూరు, మేజర్ న్యూస్**



- వెలుగుతున్న లంచావతారాలు
- చేయి తడిపిన గ్రూపులకి శ్రీనిధి రుణాలు
- ఈపూరులో రూ.75 లక్షల బకాయిలు
- చోద్యం చూస్తున్న జిల్లా అధికారులు
- చేతులు చాస్తున్న వారికే పెద్ద పేట
- ఈపూరు వెలుగు అవినీతిపరులపై విచారణ జరపాలి

పల్నాడు జిల్లాలోని పలు మండలాల వెలుగు ప్రాజెక్టులో అవినీతి అందులో వినుకొండ నియోజకవర్గంలోని ఈపూరు కూడా చేరింది. పాడుబడ్డ భవనంలా ఉన్న వెలుగు కార్యాలయం లోని వెలుగు ఆఫీస్ కి రంగులు కూడా వేయించలేని పరిస్థితిలో సిబ్బంది ఉన్నారు. ఆ భవనానికి వెలుగు సింబల్ వేయించడానికి కూడా నిధులు లేవా అని గ్రూపు సభ్యులు ప్రశ్నిస్తున్నారు. ఈ మండలంలో వెలుగులో పనిచేస్తున్న విఓ దగ్గర నుండి సిసి అలానే ఏపీఎం వరకు ఉన్న వారిపై విజిలెన్స్ దాడులు చేసి నిజాలు నిగ్గు తెలిస్తే తప్ప వీరు తీరు. మారేటట్లు లేదు. ఇక్కడ రాజకీయ పార్టీలు మారితే విఓ ఉద్యోగానికి రూ.3 లక్షలు నుండిరూ. 5 లక్షల. వరకు వసూలు చేస్తున్నారనే. తీవ్ర ఆరోపణలు ఉన్నట్లు తెలిసింది. ఈ ప్రాంతంలో అధికార పార్టీ నేతలు నిర్వహించే ప్రభుత్వ, రాజకీయ సభలకు ఏవైనా ఖర్చులు ఉంటే వాటికి గ్రూపు సభ్యుల సహకారం ఉండాలని స్థానిక అధికార్లు ఒత్తిడి చేస్తున్నట్లు చెబుతున్నారు. ఏ గ్రూపు కైనా లోన్ ఇప్పించాలంటే మామూళ్ల పేరుతో లంచాల రేట్లు ఫిక్స్ చేసి మరీ దోచుకుంటున్నారు. లోన్ కు సిఫార్సు చేసిన వెంటనే ఆ గ్రూప్ మిగతా 3వ పేజీలో



# మిర్చి కూలీల... మృత్యువాత

**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :** ఉదయం నుంచి సాయంత్రం వరకు మిరప చేలో కష్టపడి పనిచేసి తిరిగి ప్రయాణమై ట్రాక్టర్ ఎక్కి వెళుతుండగా మరో 10 నిమిషాల్లో ఇంటికి చేరుతామనగా... ట్రక్కు, ట్రాక్టర్ బోల్తా పడి మిర్చి కూలీలను మృత్యువు కబళించింది. ఈ ఘోర ప్రమాదంలో ముగ్గురు మహిళ కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా మరో కూలి మార్గమధ్యంలో వైద్యశాలకు తరలిస్తున్న గా మృతి చెందారు. స్థానికులు,పోలీసులు తెలిసిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని చాగంటివారి పాలెం గ్రామానికి చెందిన రైతు పొలంలోకి మిరపకాయలను కోసేందుకు 30 మంది కూలీలతో అరవయ్య అనే వ్యక్తి ట్రాక్టర్ తో కూలీలను తరలించారు. సాయంత్రం వరకు మిరపకాయలు కోసి తిరిగి ట్రాక్టర్ పై వస్తుండగా నరసరావుపేట – సత్తెనపల్లి ప్రధాన రహదారి లో బొల్లవరం వెళ్లే మార్గం నుంచి మైనర్ కాలువ కట్టపై తిరిగి వస్తుండగా ట్రాక్టర్ అదుపుతప్పి కాలువలో పడిపోయింది. ట్రాక్టరు, ట్రక్కు రెండు బోల్తా పడిన ఈ సంఘటనలో ముగ్గురు మహిళలు మధిర గంగమ్మ(40), మధిర సామ్రాజ్యం(43),తేనెపల్లి పద్మ (45) లు అక్కడికక్కడే చనిపోగా చక్కెర మాధవి(30) అత్యవసర వైద్యం కోసం సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయింది. పలువురికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో ట్రాక్టర్లో సుమారు 30 మంది మహిళ కూలీలు, మిర్చి గోతాలు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. సంఘటన సమాచారం తెలియగానే చాగంటివారిపాలెం,బొల్లవరం గ్రామాల నుంచి స్థానికులు పెద్ద ఎత్తున వచ్చి ట్రాక్టర్ మిగతా 3వ పేజీలో

- పని ముగించుకొని ఇంటికి వస్తుండగా బోల్తా పడిన ట్రాక్టర్
- నలుగురు మృతి, పలువురికి గాయాలు
- మృతులంతా చాగంటివారిపాలెం వాసులు
- మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది : ఎమ్మెల్యే కన్నా





## నేటి నుంచి సౌత్‌జోన్ క్రికెట్ టోర్నమెంట్

### ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళగిరి ఏసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో నిర్వహణ


**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళగిరిలోని ఏసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఈనెల 10వ తేదీ నుండి 13వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ -2025 పోటీలు జరగనున్నాయి. విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్) కార్యాలయం నేతృత్వంలో తొలిసారి సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ అంగరంగ వైభవంగా నిర్వహించబడుతోంది. ఈ ప్రతిష్టాత్మక క్రికెట్ టోర్నమెంట్ లో దక్షిణాది నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తోన్న జట్లు పాల్గొని తలపడనున్నాయి. తొలిసారిగా ఈ క్రీడలను ఆంధ్రప్రదేశ్ లో నిర్వహిస్తోండటం గర్వించదగ్గ విషయం. ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ కు అర్హత పొందేందుకు ఈ టోర్నమెంట్ ఉపయోగపడనుందని ఆడిట్ కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. టోర్నమెంట్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన క్రీడాకారులు జాతీయస్థాయిలో వారి రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని పొందుతారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవం 10 ఫిబ్రవరి, 2025న ఉదయం 8 గం.లకు జరుగుతుంది. 13 ఫిబ్రవరి, 2025న మధ్యాహ్నం 1.30 గం.లకు ముగింపు వేడుకతో టోర్నమెంట్ ముగుస్తుంది..క్రీడాభిమానం ఉన్న ప్రతిఒక్కరూ సంబంధిత మ్యాచ్ లు వీక్షించే అవకాశం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌తో ముఖాముఖి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** భారతీయ విద్యాభవన్ గుంటూరు కేంద్రంలో రెడ్ క్రాస్ రాష్ట్ర కోశాధికారి పి. రామచంద్ర రాజు నేతృత్వంలో ఆదివారం ఉదయం కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ మాత్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. గుంటూరు నగరానికి చెందిన పలువురు మేధావులు, స్వచ్ఛంద సంస్థల నేతలు పాల్గొని గుంటూరు నగర అభివృద్ధికి పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ గుంటూరు నగర సమీపంలో నల్లపాడు వద్ద గల 100 ఎకరాల చెరువును అభివృద్ధి చేసి నీటిని నిల్వ చేయగలిగితే గుంటూరు నగరానికి గ్రావిటీ ద్వారా నీరు అందించగలమని భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టిసిపేషన్ (%4) ద్వారా గుంటూరు నగరంలోని ఆసుపత్రులు, విద్యాలయాలు, పార్కులు, ప్రభుత్వ హాస్టల్స్ లు మెరుగు పరచుకోవచ్చన్నారు. నిజాయితీగా, అవినీతి రహితంగా, నిబద్ధతో కృషి చేస్తున్న డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ రోల్ మోడల్ గా ఉన్నారని రాజకీయనేతలు వారిని ఆదర్శంగా తీసుకుని కృషి చేయాలని కోరారు. డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ రెండు గంటలసేపు ఓపిగ్గా సమస్యలు విని, అర్థం చేసుకుని పరిష్కార మార్గాలను సూచించడం హర్షనీయమని అన్నారు.

## ఏకంగా ఊరినే తాకట్టు పెట్టిన వ్యక్తికి రిమాండ్ విధించిన కోర్టు..!



**గుంటూరు, మేజర్ న్యూస్ :** రెవెన్యూ అధికారుల్ని డబ్బుతో మేనేజ్ చేసి...ఏకంగా గ్రామాన్నే తన పేరు మీద ఆన్లైన్ చేయించుకొని బ్యాంకు అధికారుల్ని కూడా మేనేజ్ చేసి...తాకట్టు పెట్టి ఋణం పొందిన వ్యక్తి పై కేసు నమోదైంది. పుల్లల చెరువు మండలం సిద్దన పాలెం గ్రామ నంబర్ 296లో 8 ఎకరాలు రెవెన్యూ రికార్డుల్లో తమ పేర్లతో ఆన్లైన్ చేసుకొని బ్యాంకు లోను పొందిన గ్రామానికే చెందిన ఇద్దరు వ్యక్తులు గడ్డం సుబ్బయ్య, రామకోటయ్య. గ్రామస్థులు ఫిర్యాదుతో కేసు నమోదు కాగా కోర్టు 14 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపిన ఎస్ఐ సంపత్ కుమార్.

**ఇంతవరకు బాగానే ఉంది...!**

మరి ఆన్లైన్ చేసిన వీఆర్వో, ఆర్ఐ, రికార్డ్ ఇన్ చార్జి దాన్ని అప్రూవ్ చేసిన డిప్యూటీ తహసీల్దార్, తహసీల్దార్, మరియు కంప్యూటర్ ఆపరేటర్ లపై చర్యలు తీసుకోరా అంటున్న అదే కుటుంబ సభ్యులు...??...లాబిక్కే లక్షల్లో లంచాలు తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రాష్ట్రంలో కూటమితోనే యువత భవితకు భరోసా : చీఫ్ విప్ జీవీ





**వినుకొండ మేజర్ న్యూస్:**కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటిని గెలిపించాలని జీవీ ప్రచారం రాష్ట్రంలో కూటమి పాలనతోనే యువత భవితకు భరోసా అని, ప్రభుత్వం వచ్చిన 7 నెలల్లో ముఖ్యమంత్రి చంద్ర బాబు కూడా అదే నిరూపించారన్నారు చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అందుకే పట్టభద్రులంతా ప్రగతికి ఓటేసి ప్రభుత్వంతో కలిసి రావాలన్నారు. కూటమి అభ్యర్థికి ఓటు నిరుద్యోగుల ఉద్యోగావకాశాలకు తొలి మెట్టు అవుతుందన్నారు. ఉమ్మడి కృష్ణా- గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం వినుకొండలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రచారం నిర్వహించారు. స్థానిక 7వ వార్డులో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి, కూటమి నాయకులతో పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఆలపాటికి మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు, ఉద్యమాలు నడిపారని, ప్రజల కోసం కష్టపడే ఆలపాటికి ఓటువేసి ఆశీర్వదించాలన్నారు.

## అనధికార చేపలు, మాంసం విక్రయాల పై కఠిన చర్యలు తీసుకుంటాం

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** ప్రజారోగ్యం దృష్ట్యా నగరంలో అనధికార చేపలు, మాంసం విక్రయాల పై కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలియచేశారు. ఆదివారం నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ ప్రజారోగ్య అధికారులు బృందాలుగా ఏర్పడి నగరంలోని మణిపురం బ్రిడ్జ్ క్రింద చేపల మార్కెట్, నల్లపాడు రోడ్డు,రెడ్డి కాలేజీ రోడ్డు, మిర్చియార్డ్, నవభారత నగర్, గోరంట్ల, ఆర్.టి.ఓ ఆఫీసు, గుజ్జనగుండ్ల, అమరావతి రోడ్డు,పొన్నూరు రోడ్డు , పట్టాభిపురం ప్రాంతాలలో రోడ్ల పై అనధికారికంగా చేపలు, మాంసం విక్రయిస్తున్న వారిని గుర్తించి వారి పై దాడులు నిర్వహించి వాటిని తొలగించి, వారి వద్ద నుండి అపరాధ రుసుము వసూలు చేయుట జరిగిందన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో ఎక్కడైనా అనధికారికంగా నాటుకోళ్ళు, చేపలు మాంసం విక్రయాలు జరుపు వారిపై కఠిన చర్యలు, భారీమొత్తంలో అపరాధ రుసుము విధించుటయే కాక వారి పై చట్టప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకొనుట జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి వారం నగర పాలక సంస్థ ప్రజారోగ్యాధి కారులు బృందాలుగా ఏర్పడి దాడులు నిర్వహించుట జరుగుతుందన్నారు. నగరంలో మాంసం విక్రయాలు జరుపు యజమానులు సంబంధిత డాకుమెంట్స్ అందజేసి డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ పొంది వ్యాపారం నిర్వహించుకోవాలని, లైసెన్స్ లేని వారి షాపులను సీజ్ చేయుట జరుగుతుందని తెలిపారు. నగరంలో అనధికార మాంస విక్రయాలను అరికట్టుటకు నగర పాలక సంస్థ శానిటరీ ఇన్స్పెక్టర్లు బృందాలుగా ఏర్పడి సదరు షాప్ ల పై దాడులు నిర్వహించుట జరుగుతుందని తెలిపారు. లైసెన్స్ పొంది మాంసం విక్రయించు షాపుల యజమానులు తమ షాపు చుట్టు ప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మాంసం పై దుమ్ము, ధూళి పడకుండా మెస్ లను కట్టి ఎప్పటికప్పుడు శుభ్రత పాటించాలని తెలియచేశారు. అంతేకాక శుభ్రత పాటించని షాపుల పై ఎప్పటికప్పుడు దాడులు నిర్వహించి చర్యలు తీసుకుంటామని తెలియచేశారు. సదరు కార్యక్రమంలో యం.హెచ్.ఓ డాక్టర్ రవిబాబు, వెటర్నరీ డాక్టర్ వెంకటేశ్వర్లు, యస్.యస్ లు ఆనందకుమార్, సోమశేఖర్, రాంబాబు, అయుబ్ ఖాన్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఇతర ప్రజారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి దీవెనలు ప్రజలపై మెండుగా ఉండాలి





నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

**మాచవరం, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం మాచవరం మండలంలోని మొర్జంపాడు శ్రీలక్ష్మి నరసింహస్వామి వారి 69 వ కళ్యాణ మహోత్సవ సందర్భంగా నరసరావుపేట పార్లమెంటరీ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ఆదివారం దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దీవెనలు ప్రజలపై మెండుగా ఉండాలని ఆయన అన్నారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలకు అత్తారింటికి దారేది సినిమా ఉండా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయం పూజారులు ఎంపీ శ్రీకృష్ణదేవరాలను ఘన స్వాగతం పలుకుతూ దుశ్శాలవలతో సన్మానించారు. ఎంపీ ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణం నకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల భక్తులు తరలి వస్తూ ఉంటారని ఆయన అన్నారు. పల్నాడు ప్రాంతం లో మోర్ తిరణాల కు ప్రత్యేకత వుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ ఉన్నం నాగ మల్లికార్జునరావు, అత్తోటి నరసింహారావు, టిడిపి మండల కన్వీనర్ బొడుగుల వెంకటేశ్వర్లు, పల్నాడు జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు దున్న చెన్నై చౌదరి, గుర్రం రామారావు, గడిపూడి సైదయ్య, గడిపూడి శ్రీకాంత్, రాంబాబు, ఈ విధంగా గ్రామాల టిడిపి సర్పంచ్లు టిడిపి నాయకులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

## నాలుగు పండ్ల విభాగంలో బాపట్ల జిల్లా ఫస్ట్



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని మొర్జం పాడులో వేయించేస్తున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి 69వ కళ్యాణ మహోత్సవ సందర్భంగా జాతీయస్థాయి ఎడ్ల ప్రదర్శన పోటీలు కొనసాగుతున్నాయి. నాలుగు పండ్ల విభాగంలో బాపట్ల జిల్లా పంగులూరు మండలం పంగులూరు గ్రామానికి చెందిన చిలుకూరి నాగేశ్వరావు ఎడ్ల జత 49 26.2 అడుగుల దూరాన్ని లాగి మొదటి బహుమతి 35000 రూపాయలను కైవసం చేసుకున్నారు. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం కేసనపల్లి గ్రామానికి చెందిన నెల్లూరు రామకోటయ్య ఎడ్ల జత 48 12.9 అడుగుల దూరాన్ని లాగి ద్వితీయ బహుమతిని 30 వేల రూపాయలను కైవసం చేసుకున్నారు. కృష్ణాజిల్లా పెనుమలూరు మండలం ఎనముల కుదురు గ్రామానికి చెందిన అనంతనేని శ్రీ కావ్య శ్రీ మధు ఎడ్ల జత 46 61.6 అడుగుల దూరాన్ని లాగి తృతీయ బహుమతి 25 వేల రూపాయలను కైవసం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం మఠంపల్లి మండలం మఠంపల్లి గ్రామానికి చెందిన గాదె ఆషాద్ రెడ్డి ఎడ్ల జత 4400 అడుగుల దూరాన్ని లాగి నాలుగో స్థానం 20 వేల రూపాయలను కైవసం చేసుకున్నారు. ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం వంగపాడు గ్రామానికి చెందిన కత్తి రాజు ఎడ్ల జత 41 90 అడుగుల దూరాన్ని లాగి ఐదో బహుమతి 15 వేల రూపాయలు చేసుకున్నారు. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం క్యాసనపల్లి గ్రామానికి చెందిన కోట కోటేశ్వరావు పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం మండాది గ్రామానికి చెందిన తుమ్మ తామస్ రెడ్డి కమాండ్ ఎడ్ల జత 41 33.9 అడుగుల దూరాన్ని లాగి ఆరో స్థానాన్ని 10 వేల రూపాయలను కైవసం చేసుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం తొర్లపాడు గ్రామానికి చెందిన దర్శి సాత్విక్ యాదవ్ ఎడ్ల జత 3806.7 అడుగుల దూరం లాగి ఏడవ బహుమతి ఎనిమిది వేల రూపాయలను కైవాసం చేసుకున్నారు. ఏ భాగంలో మొదటి నాలుగు 5 ఆరు వెంకటేశ్వర్లు (మాజీ సర్పంచ్), శివరామయ్య గార్ల జ్ఞాపకార్థం కుమారులు మద్దు ప్రసాద్ మరియు బ్రదర్స్ బహుమతులు అందజేశారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణయతలగా సూరపనేని రాధాకృష్ణ, శ్రీనివాస్ రాములు వ్యవహరించారు.


# ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుంటే చర్యలు

## రూరల్ సీఐ వై శ్రీనివాసరావు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తప్పవని రూరల్ సీఐ వై. శ్రీనివాసరావు హెచ్చరించారు. ఆదివారం రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ తన సిబ్బందితో చేపట్టిన వాహన తనిఖీ ని రూరల్ సీఐ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ మాట్లాడుతూ ఆటోల్లో పరిమితికి మించి జనాన్ని ఎక్కించరాదని అలా ఎక్కించిన యెడల కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని వాహనదారులకు సూచించారు. ద్విచక్ర వాహనదారులు వాహనానికి సంబంధించి సరైన పత్రాలను కలిగి ఉండాలని, లేనిపక్షంలో వాహనాలను సీజ్ చేయటం జరుగుతుందన్నారు. ఇక కార్ డ్రైవింగ్ చేసేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని ఆయన తెలిపారు. త్రిబుల్ రైడింగ్ చేయరాదని, వాహనాలను శబ్దాలు చేస్తూ తిరగకూడదని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, అలా ఇచ్చిన ఎడల వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## పల్నాడులో ట్రాక్టర్ ప్రమాదంపై సీఎం చంద్రబాబు విచారం




**గుంటూరు, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, ముప్పాళ్లలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బొల్లవరం నుంచి కూలీలతో చాగంటివారిపాలెం వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడి గంగమ్మ, సామ్రాజ్యం, మాధవి, పద్మ అనే నలుగురు మహిళలు మృత్యువాత పడటంపై తీవ్రవిచారం వ్యక్తం చేశారు. పొలం పనులు ముగించుకుని ఇంటికి చేరుకునే సమయంలో ఇటువంటి దుర్ఘటన చోటు చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలను ఆదుకుంటామని సీఎం భరోసా ఇచ్చారు.

# ఆరు పళ్ళు విభాగంలో బాపట్ల జిల్లా ఫస్ట్



**మాచవరం మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం మాచవరం మండలంలోని మొర్జంపాడు గ్రామంలో వేంచేయుచున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి 69వ కళ్యాణ మహోత్సవ సందర్భంగా జాతీయ సాయి ఎడ్లబల ప్రదర్శన పోటీలు జరుగుచున్నవి.

**ఆరు పళ్ళు విభాగంలో.....**

బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలెం గ్రామానికి చెందిన అత్తోట శిరీష చౌదరి శివకృష్ణ చౌదరి ఎడ్ల జత 51 20.9 అడుగుల దూరాన్ని లాగి మొదటి బహుమతి 40 వేల రూపాయలను కైవసం చేసుకున్నారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం తోట పాలెం గ్రామానికి చెందిన రత్తయ్య చౌదరి, పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం పెదకూడుపాడు గ్రామానికి చెందిన ఏటుకూరి శ్రీనివాసరావు కమాండ్ ఎడ్ల జత 42 34.6 అడుగుల దూరాన్ని లాగి ద్వితీయ బహుమతి 35000 చేసుకున్నారు. కృష్ణాజిల్లా పెనుమూరు మండలం ఎనమలకుదురు గ్రామానికి చెందిన అనంతరేణి శ్రీ కావ్య శ్రీ మధు ఎడ్ల జత 42 14.2 అడుగుల దూరాన్ని లాగి తృతీయ బహుమతి 30 వేల రూపాయలు కైవసం చేసుకున్నారు. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం పెద్ద గొట్టిపాడు గ్రామానికి చెందిన గరికపాటి లక్ష్మయ్య చౌదరి, బాపట్ల జిల్లా బల్లికురవ మండలం గంగపాలెం గ్రామానికి చెందిన రాయుడు సుబ్బారావు కమాండ్ ఎడ్ల జత 41 91.2 అడుగుల దూరాన్ని లాగి నాలుగో బహుమతి 20వేల రూపాయలు కైవాసం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం కోదాడ మండలం కోదాడ గ్రామానికి చెందిన నలమాధ ఉత్తమ పద్మావతి రెడ్డి ఎడ్ల జత 4000 అడుగుల దూరాన్ని లాగి ఐదో బహుమతి 15 వేల రూపాయలు కైవసం చేసుకున్నారు. పల్నాడు జిల్లా నకరికల్లు మండలం చల్లగుండ్ల గ్రామానికి చెందిన మేక అంజిరెడ్డి ఎడ్ల జత 39 63.9 అడుగుల దూరాన్ని లాగి ఆరో బహుమతి పదివేల రూపాయలు చేసుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా పెన్నిగ్రంచిప్రోలు మండలం గుమ్మడిదూరు గ్రామానికి చెందిన కంచేటి రాజ్యలక్ష్మి శ్రీనివాసరావు ఎడ్ల జత 2600 అడుగుల దూరాన్ని లాగి ఏడోవ బహుమతి ఎనిమిది వేల రూపాయలను కైవసం చేసుకున్నారు. ఈ ఎడ్లపల ప్రదర్శన పోటీలకు పెనుమత్స రాధాకృష్ణ, శ్రీనివాస్ రాములు వ్యవహరించారు. విజేతలకు కమిటీ వారు బహుమతులు అందజేశారు.

# ఈపూరులో అవినీతి "వెలుగు"..!

(మొదటి పేజీ తరువాయి)

సభ్యుల నుండి ముందుగానే డబ్బులు దండుకుంటున్నారనే ఆరోపణలు కోకొల్లలుగా ఉన్నాయి. వీటిపై పై అధికారుల నిఘా కానీ, విచారణ కానీ లేదు. మండల స్థాయి అధికారులు చెప్పిన వాటికే పై అధికారులు తలాడిస్తున్నారు. వెలుగులో ప్రతి మూడు సంవత్సరాలకొకసారి సారి విఓ ని మార్చాలి. కానీ అ పద్ధతి ఎప్పుడో మర్చిపోయారు. ఈ పద్ధతులు ఎందుకు మర్చిపోయారు. ఇలా ఎందుకు జరుగుతుందో అధికారులు చెప్పడం లేదు. దీనివల్ల నష్టపోతున్నామని పలువురు తలలు పట్టుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఈ వెలుగు ప్రాజెక్టు కింద అర్హులైన వాళ్ళకు కాకుండా అనర్హులకు, వాళ్లకు ఇష్టం వచ్చిన వారికి లోన్లు ఇప్పిస్తే దీనివల్ల ఎగవేత దారులు, తీసుకున్న రుణాలు సరిగా చెల్లించిన వారు ఈ మండలంలో ఎక్కువగా ఉన్నారు. ( నాన్ పర్ఫామెన్స్ ఎస్ సెట్స్ ) దీనివల్ల ఇబ్బందులు వస్తాయని తెలిసిన అధికారులు ఎందుకిలా వ్యవహరిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. జిల్లా వెలుగు అధికార్లు సైతం ఇలాంటి వారికి సహాయ సహకారాలు అందిస్తున్నారనే. ఆరోపణలు వస్తున్నాయి. ఈపూరు వెలుగు ప్రాజెక్టులో ఇంత అవినీతి జరుగుతున్నా అధికారుల తీరు. మారధా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా వెలుగు కార్యాలయాలు అవినీతి కీ అడ్డాగా మారుతున్నాయని జిల్లా ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. స్త్రీ నిధి రికవరీ రాష్ట్రంలో అత్యధికంగా ఎన్పిఏ (నాన్ పర్ఫామెన్స్ ఎసెట్)రూ. 14 .70 కోట్లు ఉన్నట్లు అధికారుల. అంచనాలను బట్టి తెలుస్తోంది. ఇందులో ఒక్క ఈపురు మండలం లో రూ. 75 లక్షలు రికవరీ కావాల్సి ఉందని తెలిసింది. ఏ మండలం లో ఎక్కువ అవినీతి చేస్తే అ మండలం అధికార్లకు పెద్ద పెద్ద పదవులు ప్రమోషన్లుతో. పట్టం కడుతున్న ఆరోపణలు ఉన్నాయి. అమరావతి అచ్చంపేటలో కోట్ల రూపాయలు అవినీతి జరిగితే ఒక్క అధికార్ని కూడా ఉద్యోగం నుంచి తీసి వెయ్యేక పొగ వారికి పట్టం కట్టి పెద్ద పీఠం ఎక్కించారని పలువురు విమర్శిస్తున్నారు. కొంతమంది ఇంచార్జ ఏటీఎంలు గా కొంతమంది సిసిలకు కీ ఏపిఎం ఇంచార్జ్ ల. పదవులు ఇవ్వటంతో అక్రమార్కులు ఇందులో చేరి పెద్ద ఎత్తున లంచాలు గుంజుతున్నట్లు తెలిసింది. పెద్ద ఎత్తున విజిలెన్స్ అధికారులు దాడులు చేస్తే తప్ప ఈ అవినీతి అక్రమాలకు అడ్డు వేయలేమని చెబుతున్నారు. అసలు జీతం ఇవ్వని విఓ పోస్ట్ కీ తీసివేసిన కొంతమంది విఓ. లు తమని ఈ పదవుల్లో తిరిగితీసుకోకపోతే ఆత్మహత్య చేసుకుంటా మని బెదిరిస్తున్నట్లు కూడా తెలుస్తోంది. దీన్ని బట్టి ఇక్కడ అవినీతి రీతిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. గతంలో పరిశీలిస్తే బొల్లాపల్లి మండలంలో ఒక విఓ తను లోన్స్ విషయంలో అవినీతికి పాల్పడిందని అప్పటి ఏపిఎం గా ఉన్న వారికి వెల్లటూరు అనే ఊరికి సంబంధించిన ప్రజలు చెప్పగా వాళ్లకు న్యాయం చేయగాపొగ వాళ్లని ఉద్యోగంలో కొనసాగించిన విషయం అందరికీ తెలిసిందే. ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన సంఘటనలు కోకొల్లలు ఈ విషయాన్ని పట్టే ఆ పోస్టు ఎంత అవినీతిమయంగా ఉందో ఆలోచించుకోవచ్చు అని చెబుతున్న ప్రజలు ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ఇలాంటి వాటిని నియంత్రించాలని అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ప్రజలు కోరుతున్నారు. పల్నాడు జిల్లా వెలుగులో జరిగిన అక్రమాల పుట్టను తవ్వితే పెద్ద ఎత్తున లంచగొండుల చరిత్ర వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు.

## మిర్చి కూలీల... మృత్యువాత

(మొదటి పేజీ తరువాయి)



కింద పడిన కూలీలను రక్షించే ప్రయత్నం చేశారు. మైనర్ కాలవలో ట్రాక్టర్ బోల్తాపడటం తో మనుషులకు తీయటం కష్టమై ప్రోక్లీయెన్ తెప్పించి ట్రాక్టర్ ను తొలగించారు. మృతదేహాలను, క్షతగాత్రులను సత్తెనపల్లి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. డ్రైవర్ పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

**వైద్యశాలలో మిన్నంటిన రోదనలు**

ఒకే గ్రామానికి చెందిన నలుగురు మహిళలు మృతి చెందటంతో ఏరియా వైద్యశాలలో బంధువుల రోదానలు మిన్నంటాయి. ఇంకొద్దిసేపు ఉంటే ఇంటికి వచ్చేవారు కదమ్మా అంటూ.. స్థానికులు రోధిస్తున్న తీరు హృదయాలను కలిసి వేసింది. మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు నాయకులు స్థానికులు భారీ ఎత్తున వైద్యశాలకు చేరుకున్నారు.

**దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన శాసనసభ్యులు కన్నా**

ముప్పాళ్ళ మండలం చాగంటివారిపాలెం గ్రామస్తులకు జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం పట్ల మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రమాదంలో వ్యవసాయ కూలీల మృతి బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియ చేస్తున్నాని, ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించామని ఆయన ప్రకటనలో తెలిపారు. ముందుగా వైద్యశాల వైద్యులతో మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

## బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా గండ్రకోట శ్రీనివాసరావు



**మాచర్ల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా మాచర్ల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక మాజీ అధ్యక్షులు శీలం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ప్రెసిడెంట్‌గా గండ్రకోట శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ షేక్ గౌస్ బాషా, సెక్రటరీ పి. అనిల్ కుమార్, జాయింట్ సెక్రెటరీ షేక్ నాగూర్ జానీ, ట్రెజరర్ జి. శ్రీనివాసరావు, లైబ్రేరియన్ గా విడెల పుల్లారావు, లేడీ రిప్రజెంట్ టివ్ గా పూజల మాధవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**గురజాల, మేజర్ న్యూస్ :** చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని గుంటూరు జిల్లా వారు మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గురజాల పట్టణంలోని ఆదివారం చల్లగుండ్ల గార్డెన్స్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరం నందు కంటి సమస్యలతో బాధపడుతున్న 314 మంది రోగులకు కంటి పరీక్షల తో పాటుగా బిపి షుగర్ పరీక్షలు నిర్వహించి వీరిలో 126 మందిని కంటి శుక్లముల శస్త్ర చికిత్సల పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి కి రిఫర్ చేయడం జరిగింది.ఈ శిబిరం నందు శంకర కంటి ఆసుపత్రి చెందిన కంటి వైద్య నిపుణులు వైద్యులు డాక్టర్ కీర్తి, డాక్టర్ సిద్ధార్థ్ గార్లతో పాటుగా చల్ల గుండ్ల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ గారు , బండారు చిరంజీవి గారు, చల్లగుండ్ల నాగేశ్వరరావు గారు, అక్కినపల్లి సైదులు గారు, గూడూరి జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటుగా శంకర కంటి ఆసుపత్రి క్యాంప్ ఇంచార్జ్ సైదులు, రాంబాబు, పారామెడికల్ స్టాఫ్ మరియు వాగ్దేవి కాలేజీ విద్యార్థులు పాల్గొని తమ వంతుగా స్వచ్ఛందంగా సేవలందించారు ప్రజలందరూ పాల్గొని ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగపరుచుకున్నారు.

## పట్టణ బీజేపీ అధ్యక్షునిగా మునగాల



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి పట్టణ బీజేపీ అధ్యక్షులుగా పట్టణానికి చెందిన మునగాల నాగేశ్వరరావు నియమితులయ్యారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, నాగేశ్వరరావును నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. నాగేశ్వరరావు గతంలో బీజేపీ జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులుగా పనిచేశారు. పట్టణ బీజేపీ కార్యాలయంలో నూతనంగా అధ్యక్షులుగా నియమితులైన నాగేశ్వరరావును పలువురు నాయకులు కలసి శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాగేశ్వరరావు ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి, పట్టణంలో పార్టీని బలోపేతం చేయడానికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్, రాష్ట్ర వీవర్ సెల్ కన్వీనర్ జగ్గారపు శ్రీనివాసరావు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తుల్లిమిల్లి రామకృష్ణ, నాయకులు జవ్వాది అమ్మయ్య చౌదరి, టంకసాల ఈశ్వర నాయుడు, పడమట రాధాకృష్ణ, మొండి వీరబాబు, మేకల లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్‌పై నమ్మకానికి నిదర్శనం ఢిల్లీ గెలుపు

### బీజేపీ పట్టణ అధ్యక్షుడు కోట వెంకట సుధాకర్‌కు జీవీ అభినందనలు



**వినుకొండ మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా ఎన్డీయే డబుల్ ఇంజిన్ సర్కార్లపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకం, ఆమోదానికి ఢిల్లీ ఎన్నికల్లో భాజపా ప్రభంజనమే నిదర్శనమన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ ఎన్డీయే చేరే ముందు కూడా అదే చెప్పామని, ఇప్పుడు దేశం మొత్తంగా కూడా అదే అంగీకరిస్తోందన్నారు. ఒక బలమై లక్ష్యం కోసం బలమైన రాజకీయ నాయకత్వం అవసరమని, అది ఎన్డీయేతోనే సాధ్యమన్నారు. భారతీయ జనతా పార్టీ వినుకొండ పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన కోట వెంకట సుధాకర్ ను ఆదివారం ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఆదివారం వినుకొండలోని జీవీ కార్యాలయంలో వెంకట సుధాకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. కోట వెంకట సుధాకర్ గతంలో పట్టణ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ చంద్రబాబు, పవన్ కల్యాణ్, మోదీ అనే త్రిమూర్తుల చేతుల్లో రాష్ట్రం సురక్షితంగా ఉందని, అన్నిరంగాల్లో అభివృద్ధిలో ముందుకు దూసుకుని వెళ్తోందన్నారు. కూటమి ప్రభుత్వం కారణంగానే అమరావతి, పోలవరం, హైవేలకు నిధులతో పాటు బడ్జెట్‌లో అనేక కార్యక్రమాలకు కేటాయింపులు సాధించుకోగలుగుతున్నామని తెలిపారు.

# వైద్య శిబిరాలతో ప్రాథమిక రోగ నిర్ధారణ

### మాజీ మంత్రి అంబటి రాంబాబు



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో జరిగే ఉచిత వైద్య శిబిరాలతో ప్రాథమిక రోగ నిర్ధారణ జరుగుతుందని, తద్వారా మెరుగైన చికిత్సలు చేయించుకోవచ్చని, ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, గుంటూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు అంబటి రాంబాబు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెద్దమక్కెన గ్రామంలో గజ్జల నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వైద్య శిబిరం లో అంబటి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అంబటితోపాటు వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి, గుంటూరు మిర్చి యార్డ్ పూర్వ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, ఇతర ముఖ్య నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ నియోజకవర్గ సమన్వయకర్త భార్గవరెడ్డి ఆధ్వర్యంలో ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం మంచిదన్నారు. ప్రజలకు చేరువయ్యేందుకు, వారి ఆరోగ్యానికి మేలు చేసేందుకు ఈ శిబిరాలు ఉపయోగ పడతాయన్నారు. ప్రాథమిక చికిత్సల అనంతరం ప్రజలు మెరుగైన వైద్య సేవల కోసం భార్గవ్ రెడ్డి వారు నిర్వహిస్తున్న వైద్యశాలలో చికిత్స చేయించుకోవచ్చని సూచించారు. ఈ శిబిరంలో భార్గవరెడ్డి స్వయంగా రోగులను పరీక్షించారు. వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. వైద్య శిబిరం నిర్వహించడం పట్ల స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది. కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు, స్థానిక పెద్దలు, వైద్యులు, తదితరులు ఉన్నారు.



# ఖాదర్ బాబా 66వ ఆరాధన మహోత్సవాల్లో చీఫ్ విప్ జీవి



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలోనే మార్కాపురం రోడ్డు పసుపులేరు బ్రిడ్జి కోల్డ్ స్టోరేజ్ వద్ద ఖాదర్ బాబా 66వ ఆరాధన మహోత్సవాలు ఎంతో వైభవేతంగా కన్నుల పండగగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీఫ్ ఇఫ్ జీవి ఆంజనేయులు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు లు పాల్గొని ఖాదర్ బాబా జండా వద్ద పూజలు మరియు బాబా విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖాదర్ బాబా వారి మహిమలు అద్భుతమని ఎంతమంది మహిళా భక్తులు దంపతులు ప్రజలు ఖాదర్ బాబా వద్ద మొక్కులు తీర్చుకుంటున్నారని వారు ధన్య జీవులని ఈ సందర్భంగా కొనియాడారు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కొప్పురావూరి. బాబా వరప్రసాదరావు, కాసుల. గురునాథం, దోసపాటి. బాబు, బండి.వెంకటేశ్వర్లు, సుభాని మాస్టర్( రవీంద్ర స్కూల్) మేడం అశోక్ వి. మంగారావు గంగిశెట్టి. జగదీష్ బాబు, కాకుమాను. రామారావు, చీమకుర్తి. రత్నాకర్, బాబా. కోటేశ్వరరావు, గ్రె. నరసింహారావు,గుంటకల్. నాగేశ్వరరావు, బద్రీనాథ్ , భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి గెలుపు ఏకపక్షం కావాలి : చీఫ్ విప్ జీవీ

-ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారంపై కూటమి నాయకులకు జీవీ దిశానిర్దేశం






**వినుకొండ మేజర్ న్యూస్:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి గెలుపు ఏకపక్షం కావడంలో ఎలా౦టి సందేహం లేదన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. యువతకు చేసింది చెప్ప డం, నేతల మధ్య సమన్వ యమే అందుకు కీలకమని గు ర్తుంచు కోవాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్ని కల్లో అనుసరించాల్సిన వ్యూహం, కూటమి నాయకుల సమన్వయంపై ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. తెలుగుదేశం పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్ ఛార్జులతో పాటు తెలుగుదేశం, జనసేన, బీజేపీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి కూటమి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎక్కువ శాతం ఓట్లు పోలయ్యేలా ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధతో కృషి చేయాలన్నారు. ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించాలని సూచించారు. నియోజకవర్గంలోని 5 మండలాల్లో సుమారు 7,600 పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని, వాటిల్లో సింహభాగం కూటమి అభ్యర్థికే పడేలా కూటమి నాయకులు బాధ్యత తీసుకోవాలన్నారు. సాధారణ ఎన్నికలను ఎంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నామో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా అంతే సీరియస్‌గా తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి ఓటరును పార్టీ శ్రేణులు నేరుగా కలవాలని, సోషల్ మీడియాను పెద్ద ఎత్తున వినియోగించుకోవాలని, పట్టణ ప్రాంతాల్లో ఉండే పట్టభద్రులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జీవీ సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తరువాత జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించాలన్నారు. ఏడేళ్ల తరువాత ప్రజా ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న మార్పులు, ఉన్నత విద్యను గాడిన పెట్టేందుకు వీసీల నియామకం, రిక్రూట్‌మెంట్, తదితర అంశాల గురించి పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని జీవీ ఆంజనేయులు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగ శీను రాయల్, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.


## ఘనంగా పంచముఖ ఆంజనేయ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక షరాఫ్ బజార్ లోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో రెండవ రోజైన ఆదివారం ఉదయం శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం తిరుచ్చి వాహన సేవ పట్టణ పురవీధుల్లో కనుల పండుగగా కొనసాగింది. ఆలయ వంశపారంపర్య అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి పర్యవేక్షణలో, వేదాంతం నాగ మారుతి బృందం కళ్యాణ ఘట్టాన్ని వైఖానస ఆగమ రీతిలో ఘనంగా నిర్వహించారు. మహిళ భక్తులు విశేషంగా కళ్యాణ ఉత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమాలను ఉద్దేశించి ఆలయ ఈవో అవుతు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. అర్చకులు మాట్లాడుతూ పట్టణ పరిసర ప్రాంతాల్లోని భక్తులు వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో పాల్గొని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి కృపకు పాత్రులు కావలసినదిగా కోరారు. 11వ తేదీన శ్రీ సువర్చల హనుమత్ కళ్యాణం, 12 తేదీన శ్రీవారి రథోత్సవం, 13 పూర్ణాహుతి 14 పుష్పవతి జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ సురేష్, వ్యవస్థాపకు కుటుంబ సభ్యులు నితిన్ శాండిల్య, శ్రీ విఖన శ్రీనివాస ట్రస్ట్ సభ్యులు మూర్తి వెంకటేశ్వర రావు, గుడివాడ బాలకృష్ణ, జంధ్యం రామారావు, మదుపల్లి చంద్రశేఖర్, సంకీర్తన బృందం అధ్యక్షురాలు మూర్తి అనురాధ, సభ్యులు పాల్గొన్నారు.

# సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నగరంలోని గండాలయ పేటలో స్థానిక సత్య సాయి భజన మండలి ఆధ్వర్యంలో డీవైఎఫ్ఐ సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ ఎన్ మాధవి లత జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. సాధారణ వైద్య సేవలు, డెంటల్, స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు వైద్య సేవలు అందించారు. డాక్టర్ ఎన్ మాధవి లత, డాక్టర్ వంశీకృష్ణ మాజేటి, డాక్టర్ కృష్ణ చైతన్య శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 100 మందికి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర మెడికల్ ఇన్‌చార్జి పూసపాటి సాయికృష్ణ, పట్టణ సత్యసాయి భజన మండలి కన్వీనర్ డాక్టర్ రామారావు, సీపీఎం నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, డీవైఎఫ్ఐ నాయకులు ఎన్ నాగేశ్వరరావు, ఎస్ చైతన్య, ఎస్ రమేష్, డీ కిట్టు సాయి, ఎం రమేష్ బాబు, ఎస్ వెంకటేష్, భజన మండలి ప్రతినిధులు రాధిక, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో టిఎన్‌యుఎస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ




**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు బృందావనం గార్డెన్స్‌లోని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి వారి కార్యాలయం నందు వారి చేతుల మీదుగా టిఎన్‌యుఎస్ డైరీ, క్యాలెండరు ఆవిష్కరణ చేయుట జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయసమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. మరియు పదవ తరగతి ఫలితాలు నూటికి నూరు శాతం సాధించాలని ఉపాధ్యాయుల సమస్యలు కూడా సాధ్యమైనంత వరకు తీరుస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో టిఎన్‌యుఎస్ రాష్ట్ర కార్యదర్శి జగదీష్ కుమార్, జిల్లా అధ్యక్షులు పసల బాలస్వామి, గౌరవ సలహాదారులు ఫణిదత్తు, సహాధ్యక్షులు శ్రీధర్, వీరయ్య, టౌన్ అధ్యక్షులు షరీఫ్, శ్రీనివాస్, కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

# నేడు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

- నులిపురుగుల నిర్మూలనకు వైద్య ఆరోగ్య శాఖ సర్వసన్నద్ధం..
- మాత్రలు అందుకోని వారికి ఈనెల 17న మరోసారి పంపిణీ..



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఈ నెల 10వ తేదీ జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం సందర్భంగా 1 నుండి 19 ఏళ్ల మధ్యవయస్సు గల చిన్నారులు, విద్యార్థులకు అల్బెండజాల్ మాత్రల పంపిణీకి సర్వం సిద్ధం చేసినట్లు డాక్టర్ ప్రవీణ్ దీప్తి తెలిపారు ఈ వ్యాధి నిర్మూల కోసం 400 మిల్లీ గ్రాముల చప్పరించే అల్బెండజాల్ మాత్రల్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల ద్వారా రెండేళ్లకోసారి అందజేస్తున్నా మన్నారు. అంగన్వాడీలలో నమోదు చేసుకున్న వారితో పాటు పాఠశాలలకు వెళ్ళని చిన్నారులకు కూడా ఈ మాత్రల్ని సోమవారం పంపిణీ చేయాలని నిర్ణయించామని చెప్పారు. సోమ వారం మాత్రల్ని అందుకోని వారికి ఈ నెల 17వ తేదీన మాప్అప్ డే రోజున మాత్రల్ని అందజేస్తామన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు అంగన్వాడీ వర్కర్లు, టీచర్లు పిల్లలకు ఈ మాత్రల్ని అందజేస్తా మన్నారు. మండలములోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అన్ని అంగన్వాడీ సెంటర్లలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో, కాలేజీ లలో 1 సంవత్సరం వయస్సు నుండి 19 సంవత్సరముల వయసు గల వారికి సోమవారం అల్బెన్డజోల్ మాత్రల ఆరోగ్య సిబ్బంది మాత్రలు మింగిస్తా రన్నారు. 2 సంవత్సరములలోపు పిల్లలకు సగం మాత్ర 2 సంవత్సరాల నుండి 19 సంవత్సరముల వరకు 1 మాత్రను మింగిస్తారు. ఈ మాత్రలు పేగులలోని నులిపురుగులను పూర్తిగా తొలిగించి పిల్లలను ఆరోగ్య వంతులుగా ఉంచేందుకు ఉపయోగ పడుతుందని. జబ్బులు బారి నుండి విముక్తి పొందుతారు అన్నారు. ఈ మాత్రలు ప్రతి 6 నెలలకు ఒక్కాసారి ఉచితం గా ఏరియా లోని అన్ని అంగన్వాడీలలోను పాఠశాల లలోను కాలేజీలలోను ఆరోగ్య సిబ్బంది ద్వారా మింగిస్తారు అన్నారు. ఈ మాత్రల వలన ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లు ఉండవని ఇవి పూర్తి ఆరోగ్యకరమైన వని తెలిపారు పెదకాకాని ఆరోగ్య కేంద్రం పరిధిలో 42 అంగన్వాడీ కేంద్రములలో 616 విద్యార్థులు. 48 ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలలో 10341 మంది విద్యార్థులు 4 కాలేజీ లలో 4209 మంది విద్యార్థులు మొత్తము 15166 మంది పిల్లలకు అల్బెన్డజోల్ మాత్రలు పంపిణీ చేయుటకు 73 మంది ఆరోగ్యకార్యకర్తలు 3 సూపర్వైజర్లు 2 వైద్యాధికారుల పర్యవేక్షణలో అల్బెన్డజోల్ మాత్రలను పంపిణీ సిద్ధంగా ఉన్నారన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జ్, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

## భక్తిశ్రద్ధలతో ఫిరోజీ రుషింద్రుల వారి ఆరాధనోత్సవాలు



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** చత్రపతి కళా పరిషత్ వారి ఆధ్వర్యంలో శ్రీ ఫిరోజి రుషింద్రుల వారి 136 వ వార్షిక ఆరాధన సందర్భంగా రాష్ట్ర స్థాయిలో కూచిపూడి నృత్య పోటీలు ఘనంగా జరిగాయి. న్యాయ నిర్ణీతలు భరణి పద్మశ్రీ, ప్రియాంక లు వ్యవహరించారు. ఈ పోటీలో గ్రూప్ విభాగంలో నటరాజు గ్రూప్ సత్తెనపల్లి ప్రధమ బహుమతి, రెండో బహుమతి తేజస్విని హిరణ్య సాయి, గుంటూరు మూడో బహుమతి అక్షయ గ్రూప్ సత్తెనపల్లి, కన్సిలేషన్ భాను గ్రూప్ సత్తెనపల్లి హరిణి గుంటూరు లిఖిత సత్తెనపల్లి సోలో విభాగంలో మొదటి బహుమతి హిరణ్య సాయి, గుంటూరు రెండో బహుమతి తేజస్విని గ మూడో బహుమతి యునైకా మెహతా, కన్సిలేషన్ తన్విక ఆదర్శ మెహతా, తేజస్విని గుంటూరు వారు కైవసం చేసుకున్నారు. చత్రపతి కళాపరిషత్తు నిర్వాహకులు పులహరి బానోజీ, వివో గోవిందు, కటికే నాగేశ్వరరావు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పివి భవాని, ప్రసాద్ శివాజీ, చిన్న విశ్వనాధ్ రఘు, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్లీ పోలీస్ దుర్గి ఎస్ఐ



**దుర్గి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, దుర్గి పోలీస్ స్టేషన్ నందు యస్ఐ గా విధులు నిర్వహిస్తున్న సుధీర్ కుమార్ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ, వారితో స్నేహపూరిత పలకరింపుతో వారి సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరిస్తున్నారని ప్రజల నుండి వినిపిస్తున్న మాట... ఈ నేపథ్యంలో ఆయనను ఫ్రేండ్లీ పోలీస్ అని ప్రజలు పిలుస్తున్నారు. సమస్యల పట్ల పోలీస్ స్టేషన్ కు వచ్చిన వారికి పరిష్కారం చూపడమే కాక సమాజంలో ఎలా నడుచుకోవాలి అని, అదేవిధంగా రోడ్డు ప్రయాణం లో హెల్మెట్ వాడుట వలన కలిగే మేలును గురించి వివరిస్తున్నట్లుగా సమాచారం. ఇతరులకు ఆదర్శప్రాయంగా ఉన్న దుర్గి ఎస్సై సుధీర్ కుమార్ ప్రవర్తన పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కుందేటి శ్రీనివాస్ ఆకస్మిక మృతి - చేబ్రోలులో విషాదం



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం చేబ్రోలు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు , ప్రముఖ అర్చకుడు కుందేటి శ్రీనివాస్ ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు. పలువురితో చక్కగా మాట్లాడుతూ కలుపు గోలుగా ఉండి, అందరికీ తలలో నాలుకలా ఉండే కుందేటి శ్రీనివాస్ మృతి పట్ల చేబ్రోలు గ్రామంలో విషాదఛాయలనుకున్నాయి. కుందేటి మృతి చెందాడు అనే విషయం నమ్మశక్యంగా లేదని పలువురు చర్చించుకుంటున్నారు. అనుకోని విధంగా ఒక్కసారిగా కుందేటి మృతి చెందాడు అని తెలియడంతో ఆయన కుటుంబ సభ్యుల రోధనలు. చూపరులను కంటతడి పెట్టించింది. గుంటూరు జిల్లాలోని అనేకమందికి ఆయన అర్చకుడిగా సుపరిచితుడు. ఎవరు పిలిచినా కాదనకుండా కార్యక్రమాలకు హాజరయ్యేవారు. అలాంటి వ్యక్తి మృతి పట్ల సన్నిహితులు, శ్రేయోభిలాషులు, తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. శ్రీనివాసరావుకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. జిల్లా నలుమూలల నుంచి పలు ప్రముఖులు కుందేటి శ్రీనివాస్ కు ఘనంగా నివాళులర్పించారు. గుండెపోటుతో మరణించారని విషయం తెలియడంతో పలువురు స్నేహితులు, తెలుగుదేశం నాయకులు శ్రీనివాస్ ఇంటి వద్దకు చేరి పార్థ్వదేహానికి నివాళులర్పించారు. విషయం తెలుసుకున్న వెంటనే పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ హుటా హుటిన చేబ్రోలు వచ్చి కుందేటి శ్రీనివాసరావు పార్థ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ ఒక మంచి నేతను కోల్పోయిందని ఆయన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి కుమార్తెలను ఓదార్చారు. ధూళిపాళ్లతో పాటు పలువురు తెదేపా నాయకులు ఇంటి వద్దకు చేరుకున్నారు. నేడు చేబ్రోలులో అంత్యక్రియలు జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.

# "దంతాల ప్రథమ శత్రువులు నోటిలో నివసించే సూక్ష్మజీవులే"

### డాక్టర్ చల్లా చైతన్య , దంత వైద్య, శస్త్ర చికిత్సనిపుణులు




**గుంటూరు మేజర్ న్యూస్ :** నోరు అనేక రకాల హానికర సూక్ష్మజీవులకు నిలయమని నోరు ఎప్పటికప్పుడు శభ్రంగా ఉంచుకోకపోతే, నోటి దుర్వాసన, పుండ్లు పడడం, చిగుళ్ల వాపు, దంతాలు ఊడటం వంటి సమస్యలు తలెత్తుతాయని కాస్మోడెన్స్ దంత వైద్యశాల, దంత వైద్య , శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ చల్లా చైతన్య అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక బ్రాడీపేట లోని ఎస్ హెచ్ ఓ భవనంలో ఎస్ హెచ్ ఓ హైపర్ టెన్షన్ అండ్ దయాబెటిక్ క్లబ్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహించిన "ఉచిత దంత వైద్య శిబిరం ,శాస్త్రీ అవగాహన సభ "లో డాక్టర్ చైతన్య పాల్గొని ప్రసంగించారు. సభకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి. ధనుంజయ రెడ్డి అధ్యక్షత వహించారు .డాక్టర్ చైతన్య ప్రసంగాన్ని కొనసాగిస్తూ వయసు పెరిగిన కొద్దీ వయసుతో పాటే పళ్ళు ఊడిపోతాయనే భావన చాలామందిలో ఉందని, అయితే తగిన ముందు జాగ్రత్తలు తీసుకుంటే వయసుతోపాటు పళ్ళు ఊడడాన్ని నిరోధించవచ్చని అన్నారు. పోషకాహార లోపం, విటమిన్ల లోపం నోటి వ్యాధులకు కూడా కారణమవుతాయి అన్నారు. నోటిలో దాదాపు 200 నుండి 300 రకాల సూక్ష్మ జీవులు 10 మిలియన్ల దాకా ఉంటాయన్నారు .అవి ఎప్పుడు మనం తినే ఆహార పదార్థాల్లోని పిండి పదార్థాలను, చక్కెరలను వినియోగించు కుంటూ, వృద్ధి చెంది నోటి దుర్వాసనకు, దంత క్షయానికి కారణమ వుతాయన్నారు. మనం నిద్రపోయే సమయంలో మరింతగా సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయి అన్నారు. అందువల్ల నోటిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మన శరీరంలో దంతాల వినియోగం ఎక్కువగా ఉంటుందని, దంతాలలో ఉండే సిమెంట్, ఎనామిల్, నిత్యం వివిధ రకాల సూక్ష్మజీవుల కు, విష రసాయనాలకు గురవుతాయన్నారు. వీటికి తోడు చుట్ట, బీడీ, సిగరెట్, మద్యం తాగే వారిలో, గుట్కా, కైని, పాన్ మసాలా, వక్కపొడి వంటివి నమిలే వారిలోను నోటిలోని అన్ని అవయ వాలైన నాలుక, పెదాలు, దవడలతో పాటు, దంతక్షయం కూడా జరుగుతుం దన్నారు. కొందరిలో దంతాలలో రంధ్రాలు ఏర్పడతా యన్నారు. వీటినే మనం పిప్పి పళ్ళు అంటామన్నారు. ఈ రంధ్రాలలో ఆహార పదార్థాలు ఇరుక్కుపోయి, రంధ్రం కాస్త పెద్దదవు తుంది అన్నారు. మొదట్లో నొప్పి ఉండదన్నారు. రంధ్రంకొంత పెరిగి చివరకు చిగురుకు తాకాక ఆహారం నమలాలంటే నొప్పి పుడుతుందన్నారు. అతి చల్లదనాన్ని అతి వేడిని భరించలేరన్నారు. కనీసం చల్లని గాలి తగిలిన నొప్పి వస్తుందన్నారు .అప్పుడు రంధ్రాలను పూడం లేదా వాటిని పీకటం చేయవలసి వస్తుందన్నారు ముందు జాగ్రత్తలు తీసుకొని దంతాల సమస్యలను చాలావరకు నిరోధించవచ్చునన్నారు నోటిని ప్రతిరోజు ఆహారం తీసుకున్న తర్వాత శుభ్రం చేసుకోవాలన్నారు వృద్ధులు దంతాలు ఊడిపోతే కృత్రిమ దంతాలను అమర్చుకోవాలి అన్నారు లేకపోతే ఆ ప్రభావం పక్కన దంతాలపై పడి త్వరగా ఊడిపోతాయన్నారు ప్రతి ఒక్కరూ చిన్న వయసునుండేదంతా పరిరక్షణపై దృష్టి పెట్టాలన్నారు సభాధ్యక్షులు టి ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ నోటీ ఆరోగ్యంతో పాటు, శరీర ఆరోగ్యం కూడా కాపాడుకోవా లన్నారు. వ్యాధులు వచ్చాక, వైద్యుని సంప్రదించి ఆరోగ్యపరంగా ఆర్థికపరంగా నష్టపోకుండా ముందు జాగ్రత్తలతో ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నదే తమ సంస్థల లక్ష్యం అన్నారు. సభానంతరం డాక్టర్ చైతన్య, దంత సమస్యల బాధ్యతులను పరీక్షించి వైద్య సలహాలు అందజేశారు. వైద్య శిబిరంలో ఎస్ హెచ్ ఓ మేనేజర్ పి. నిర్మలరాణి ,మే కల రామారావు,చావా శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీహనుమమాన్ చాలీసా పారాయణం పోటీలకు విశేష స్పందన



**తెనాలి, మేజర్ న్యూస్ :** బాల్యంనుండి బాల, బాలికలకు విద్యతో పాటు ఆధ్యాత్మిక చింతన ఎంతైనా అవసరం అనే భావనతొ నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణ పోటీలకు విశేష స్పందన లభించింది. స్థానిక నెహ్రూ రోడ్ లో వేంచేసియున్న శ్రీ రుక్మిణి సత్యభామా సమేత శ్రీగోవర్ధన స్వామి ఆలయంలో ఆదివారం శ్రీ లక్ష్మీ శారదా సంగీత ఆలయం నిర్వాహకులు గౌరావజుల ఆంజనేయశాస్త్రి పర్యవేక్షణ లో 5నుండి20 సంవత్సరాల లోపు వారికి హనుమాన్ చాలీసా, పారాయణం పోటీలు, జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో నిర్వహించారు. సంగీత విధ్వాంసులు ఉప్పులూరి శారదాచలపతి, ఆరాధ్యుల ఆదినారా యణలు న్యాయనిర్ణేతలుగా వ్రవహరించారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. రాగ తాళయుక్తంగా హనుమాన్ చాలీస పారాయణ చేసి జూనియర్స్ విభాగంలో పార్ధసాయికృష్ణ, ప్రధమబహుమతి, తన్మయి ద్వితీయబహుమతి, లక్ష్మీప్రణతి తృతీయబహుమతి సాధించాగ. సీనియర్స్ విభాగంలొసుచరిత, రత్నప్రియాంక, గ్రీష్మలు,ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. పదిమందికి కన్సోలేషన్ బహుమతులను, నిర్వాహక కార్యవర్గం అందజేశారు. కార్యక్రమంలో కొండపి శ్రీనివాస్, అందె బాలచంద్రమౌళి, ఆలయ అర్చక స్వామి టి. రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన జీవితానికి స్విమ్మింగ్ దోహదం



**తెనాలి, మేజర్ న్యూస్ :** ఆరోగ్యవంతమైన జీవితానికి స్విమ్మింగ్ ఎంతగానో దోహద పడుతుందని సంగం జాగర్లమూడి స్విమ్మర్స్ అసోసి యేషన్ అద్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు అన్నారు. మండలలోని సంగం జాగర్లమూడి గ్రామశి వారులోని సంగమేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించిన అసోసియేషన్ సమావేశంలో సబ్ రిజిస్టార్ గాఉద్యోగ విరమణ చేసిన సంస్థ సభ్యుడు గుడికందుల అర్జునరావు దంపతులను సత్కరించారు. అదేవిధంగా ఈనెల 2వ, తేదీన, ఆక్వాడెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కృష్ణానది లొ నిర్వహించిన ఈత పోటీలలొ తృతీయ బహుమతి సాధించిన పిట్టు నాగ బ్రహ్మారెడ్డిని, సంస్థ సభ్యులు పొదిలివాసు, నారాయణ లు ఘనంగా సత్కరించారు. కార్యక్రమ ప్రాధాన్యతను సంస్థ అద్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వరరావు వివరించారు. తెనాలిలొ స్విమ్మర్స్ కోసం స్విమ్మింగ్ ఫూల్, ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, కేబుల్ శ్రీను,రాఘవరెడ్డి, జనార్ధన్, రాఘవ, నిరంజన్, పాలడుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఏపీపీఎస్సీ
గ్రూప్-2 మెయిన్స్
ఫిబ్రవరి 23,2025

# ఏపీ హిస్టరీ గ్రాండ్ టెస్ట్ -2

**37.** కాకతీయుల నాణెములలో ఇది లేదు?
1. వీసం  2. కానీ
3. మాడ  4. ఏణం

**38.** కాకతీయుల కాలంనాటి ఆహార విహారాలకి సంబంధించిన వ్యాఖ్యానాలను గమనించండి?
ఎ. భోగిభాండాలు అనగా ధాన్యము
బి. కోలభాండాలు అనగా నువ్వులు, ఆవాలు, మిరియాలు,
సి. మణిభాండాలు అనగా ముత్యాలు, పగడాలు, గాజు, రుద్రాక్షలు
డి. భూరి భాండాలు అనగా దానధర్మాలు.
1. ఎ,బి,సి,డిలు నిజం  2. డి మాత్రమే ఫాల్స్
3.ఎ ఒక్కటే నిజం  4. ఎ,బి,సిలు ఫాల్స్

**39.** బ్రాహ్మణులలో వైదికులు మరియు నియోగులు అని కులాలు ఏర్పడిన కాలము ఏది?
1. రుద్రమదేవి కాలం  2. గణపతిదేవుడి కాలం
3. రెండో ప్రతాపరుద్రుడి కాలం
4. మొదటి ప్రతాపరుద్రుడి కాలం

**40.** ఈ క్రింది జతలను గమనించండి.
ఎ. ఈదరవారు - గీత కార్మికులు
బి. తమ్మడ్లు - వ్యవసాయదారులు
సి. దాసరులు - శైవులు
డి. జంగం వారు - వైష్ణవులు
1. పై వానిలో నాలుగు కూడా నిజం
2. పై వానిలో రెండు జతలు నిజం
3. పై వానిలో ఒక్క జత నిజం
4. పై జతలలో అన్నీ నిజం

**41.** కాకతీయుల పాలనలో గ్రామ పాలనా పెద్దలను అయగార్లు అంటారు. వీరు ఎంతమంది?
1. ఆరుగురు  2. పన్నెండు
3. పద్దెనిమిది  4. డెబ్బదిరెండు

**42.** ప్రస్తుతం రాష్ట్రంతో సమానమయిన విజయనగర కాలంనాటి పాలనా విభాగం ఏది?
1. నాడు  2. ప్రదేశం
3. మండలం  4. ఇవేవీకావు

**43.** విజయనగర కాలంనాటి అమరనాయంకర సైనిక వ్యవస్థకి సంబంధించి నిజం కానిది?
1. ఈ వ్యవస్థ కాకతీయుల నాయంకర వ్యవస్థ నుండి తీసుకోబడింది.
2. ఈ వ్యవస్థ సమకాలీన ఢిల్లీ సుల్తానుల ఇక్తా వ్యవస్థ నుండి తీసుకోబడింది.
3. అమర నాయంకరుడు అమరంలో పన్ను వసూలు బాధ్యతను కలిగి ఉంటాడు.
4. దుర్గాల రక్షణను అమరనాయంకరుడే చూడాలి.

**44.** విజయనగరం రాజ్యానికి మరియు పంట పొలాలకు ప్రధాన నీటి వనరు ఏది?
1. కాలువలు  2. ఆనకట్టలు
3. చెరువులు  4. వర్షాధారం

**45.** పర్షియా గుర్రాల వ్యాపారి ఫెర్రో న్యూనిజ్ ప్రకారం విజయనగరంలో
1. మహిళా జ్యోతిష్యులున్నారు.
2. మహిళా రక్షక భటులున్నారు.
3. మహిళా మల్లయోధులున్నారు.
4. బహుభార్యత్వం లేదు.

**46.** మాలిక్-ఇ-దక్కన్ అనగా?
1. తళ్ళికోట యుద్ధంలో పాల్గొన్న ఐదుగురు బహమనీ రాజులు
2. తళ్ళికోట యుద్ధంలో భారీగా ఉపయోగించ బడిన ఫిరంగి
3. భౌగోళికంగా రాయచూర్ దో-ఆబ్
4. బహ్మనీల మంత్రి మహ్మద్ గవాన్

**47.** విజయనగర రాజులు లంచగొండులయిన పాలనాధికారులను ఎలా నియంత్రణ చేయగలిగారు?
1. రకరకాల దివ్య పరీక్షల ద్వారా
2. ఏనుగులతో తొక్కించడం ద్వారా
3.లంచగొండులయిన అధికారుల కార్యాలయాల ముందు సత్యాగ్రహాలు చేయడం ద్వారా
4. లంచగొండులను శాశ్వతంగా పదవుల నుండి తొలగించడం ద్వారా

**48.** 1498లో వాస్కోడిగామా కేరళలోని కాలికట్‌ని దర్శించినపుడున్న విజయనగర రాజవంశం గుర్తించుము?
1. సంగమ  2. తుళువ
3. సాళువ  4. అరవీడు

**49.** శ్రీ కృష్ణదేవరాయలు తన తూర్పు దిగ్విజయ యాత్రల్లో భాగంగా తులాపురుష దానాన్ని నిర్వహించిన ప్రదేశం ఏది?
1. కొండవీడు  2. కొండపల్లి
3. ఉదయగిరి  4. అమరావతి

**50.** శ్రీకృష్ణదేవరాయలి కాలంలో ఉమ్మత్తూరును ఏలిన పరిపాలకుడి పేరేది?
1. రంగనాథ  2. రంగరాజ
3. గంగరాజా  4. కొల్లెగల్‌రాజు

**51.** విజయనగరానికి-బహ్మనీలకు మధ్య బలమయిన ఘర్షణకు ప్రధాన కారణం?
1. జీహాద్
2. సారవంతమయిన రాయచూర్ దో ఆబ్
3. రాజ్యాధికార కలహాలు
4. అళియరాయరాయలి మితిమీరిన అహంకారం






**52.** విజయనగర రాజధాని హంపి కాగా శ్రీకృష్ణదేవరాయలి కాలంలో మరో రాజధాని నగరం నిర్మించబడినది. దాని పేరు నాగులాంపురం. కాగా నాగులాంపురాన్ని ప్రస్తుతం ఏ పేరుతో పిలుస్తున్నారు?
1. బెంగుళూరు  2. చిక్‌మంగుళూర్
3. బెల్గాం  4. హెూస్పేట్

**53.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంచే నిషేధించబడిన చింతామణి నాటక రచయిత ఎవరు?
1. కోరాడ రామచంద్రమూర్తి
2. గురజాడ అప్పారావు
3. కాళ్ళకూరి నారాయణరావు
4. కొండుభట్ల సుబ్రహ్మణ్య శాస్త్రి

**54.** 1605లో నెదర్లాండ్స్ లేదా డచ్ వారి ప్రధాన కేంద్రం ఏది?
1. సూరత్  2. భీమిలి
3. మచిలీపట్నం  4. నిజాంపట్నం

**55.** గొడ్డలి పన్నుకి వ్యతిరేకంగా జరిగిన రేకపల్లి తిరుగుబాటుకు (1879) నాయకుడు ఎవరు?
1. అంబుల్ రెడ్డి  2. తమ్మన్న దొర
3. చంద్రయ్య
4. సర్దార్ జంగం పులికంట సాంబయ్య

**56.** ఈ క్రింది వానిలో ఏ పోరాటం చిగురు పన్నుకి వ్యతిరేకంగా 1879లో జరిగింది?
1. వడ్డిగూడెం పోరాటం  2. రంపపోరాటం
3. మన్యం పోరాటం  4. మిరప టపా పోరాటం

**57.** వందేమాతరం ఉద్యమకాలంలో రాజమండ్రి కళాశాల సంఘటన జరిగింది. ఇందులో పాల్గొన్నందుకు గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు సస్పెండ్ అయ్యారు. ఇలా గాడిచర్లను సస్పెండ్ చేసిన అప్పటి రాజమండ్రి ట్రైనీ కాలేజి ప్రిన్సిపల్ ఎవరు?
1. విలియం హంటర్  2. జనరల్ హంటర్
3. మార్క్విస్ హంటర్  4. మార్క్ హంటర్

**58.** హెూంరూల్ ఉద్యమకాలంలో అనిబిసెంట్ మదనపల్లిలో ఏర్పాటు చేసిన జాతీయ కళాశాలకు ప్రిన్సిపల్ ఎవరు?
1. హెచ్.జె. కజిన్స్  2. ఫెండర్‌కోస్టు
3. విలియం టేలర్  4. మార్క్ టేలర్

**59.** అల్లూరి సీతారామరాజును పట్టుకోవటానికి మన్యం ప్రాంతానికి వచ్చిన రూదర్‌ఫోర్డ్ అంతకు మునుపు ఎవరు?
1. అనంతపురం జిల్లా కలెక్టర్
2. గుంటూరు సబ్ కలెక్టర్
3. మలబార్‌దళం నాయకుడు
4. బ్రిటీష్ స్పెషల్ కమిషనర్

**60.** 1928 ఫిబ్రవరి 3న సైమన్ కమిషన్‌కి వ్యతిరేకంగా మద్రాసు నిరసన సభకి అధ్యక్షులు ఎవరు?
1. అయ్యదేవర కాళేశ్వరరావు
2. టంగుటూరి ప్రకాశం
3. బులుసు సాంబమూర్తి
4. తెన్నేటి విశ్వనాథం

**61.** 1928 సైమన్ కమిషన్‌కి వ్యతిరేకంగా మద్రాసులో జరిగిన ర్యాలీకి నాయకులు ఎవరు?
1. టంగుటూరి ప్రకాశం
2. అయ్యదేవర కాళేశ్వరరావు
3. తెన్నేటి విశ్వనాథం
4. భోగరాజు పట్టాభిసీతారామయ్య

**62.** గుంటూరుజిల్లా తుళ్ళూరు, నిడుబ్రోలులలో కమ్యునిష్టు రాజకీయ పాఠశాలలను ఏర్పాటు చేసినది?
1. ఎన్.జి. రంగ
2. పుచ్చలపల్లి సుందరయ్య
3. చంద్రరాజేశ్వరరావు
4. అన్నాప్రగడ కామేశ్వరరావు

**63.** ఆంధ్రా జాతీయోద్యమ కాలంలో కాంగ్రెస్ అనే పత్రిక?
1. కాంగ్రెస్ వారిది  2. కమ్యూనిస్టులది
3. సోషలిస్టులది
4. వ్యవసాయ సంఘాల వారిది

**64.** 1913లో విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ తొలి లైబ్రరీ అసోసియేషన్‌కు తొలి అధ్యక్షులు ఎవరు?
1. అయ్యంకి వెంకట రమణయ్య
2. గాడిచర్ల హరిసర్వోత్తమరావు
3. పాతూరి నాగభూషణం  4. చిలకమర్తి

**65.** నెమలి నృత్యాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఏ గిరిజన తెగవారు చేస్తారు?
1. కోయ  2. గోండు
3. సవర  4. చెంచు

**66.** పొట్టి శ్రీరాములు గారి ఆత్మార్పణకు (1952 డిశెంబరు)ప్రధాన కారణం ఏమిటి?
1. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు
2. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు
3.మద్రాసు రాజధానితో కూడిన ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు
4. కర్నూల్ రాజధానితో కూడిన ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు

**67.** ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఎంతశాతం జనాభా తెలుగువారు ఉండినారు?
1. 58%  2. 40%
3. 60%  4. 50%

**68.** ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమం ప్రారంభమయిన తొలి దశలో (1911) ఆంధ్రరాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన పత్రిక ఏది?
1. స్వతంత్ర  2. ఆంధ్రపత్రిక
3. కృష్ణాపత్రిక  4. ది హిందూ

**69.** ఎన్.జి. రంగా గారి కృషికార్ లోక్ పార్టీ ప్రకారం ఆంధ్రరాష్ట్ర రాజధానిగా దేనిని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు?
1. విజయవాడ  2. నిడుబ్రోలు
3. కర్నూలు  4. తిరుపతి

**70.** ఆంధ్రా ఠాగూర్‌గా పిలువబడిన ఒకప్పటి ఆంధ్రా ముఖ్యమంత్రిని గుర్తించండి.
1. దామోదరం సంజీవయ్య
2. నీలం సంజీవరెడ్డి
3. భవనం వెంకట్రామిరెడ్డి
4. బెడవాడ గోపాలరెడ్డి

**71.** పెద్దమనుషుల ఒప్పందం ఆంధ్రా-రాయలసీమ-తెలంగాణ నాయకుల మధ్య 1956లో జరిగిన ప్రదేశాలు
1. శ్రీభాగ్ గృహం  2. హైదరాబాద్‌లోని హౌస్
3. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్
4. ఎన్‌జి రంగా భవన్ గారి భూమి.

**72.** 1969 తెలంగాణా ఉద్యమ కాలంనాటి ఆంధ్రప్రదేశ్ సి.ఎం. ఎవరు?
1. జలగం వెంగళరావు  2. కాసు బ్రహ్మానందరెడ్డి
3. మర్రి చెన్నారెడ్డి  4. పి.వి. నరసింహారావు

**73.** 1956 ఆంధ్రప్రదేశ్ ఏర్పడే నాటికి హైద్రాబాద్ చివరి ముఖ్యమంత్రి ఎవరు?
1. మర్రి చెన్నారెడ్డి  2. కె.వి. రంగారెడ్డి
3. మీర్ ఉస్మాన్ అలీఖాన్
4. బూర్గుల రామ కృష్ణారెడ్డి

**74.** 1972 జై ఆంధ్రా ఉద్యమంలో భాగంగా విజయవాడలో ఏర్పాటు చేసిన సమాంతర ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగా పనిచేసినది ఎవరు?
1. కాకాని వెంకటరత్నం  2. బి.వి. సుబ్బారెడ్డి
3. తెన్నేటి విశ్వనాధం  4. గౌతులచ్చన్న

**75.** ఎన్.టి.ఆర్.కి భారత ప్రభుత్వం ఇచ్చిన పురస్కారం గుర్తించండి?
1. పద్మశ్రీ  2. పద్మవిభూషణ్
3. పద్మభూషన్
4. రఘుపతి వెంకయ్య పురస్కారం.

**జవాబులు :**
1)1, 2)2, 3)4, 4)1, 5)4, 6)1, 7)4, 8)3, 9)2, 10)2, 11)2, 12)3, 13)4, 14)1, 15)4, 16)2, 17)1, 18)2, 19)3, 20)4, 21)3, 22)4, 23)1, 24)4, 25)2, 26)3, 27)2, 28)2, 29)1, 30)2, 31)3, 32)3, 33)3, 34)2, 35)1, 36)2, 37)4, 38)2, 39)2, 40)2, 41)2, 42)3, 43)1, 44)2, 45)4, 46)2, 47)3, 48)3, 49)4, 50)3, 51)2, 52)4, 53)3, 54)3, 55)1, 56)2, 57)4, 58)1, 59)2, 60)3, 61)1, 62)4, 63)2, 64)4, 65)4, 66)3, 67)2, 68)4, 69)4, 70)4, 71)3, 72)2, 73)3, 74)2, 75)1



హిస్టరీ రఫీసార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## ఘనంగా శ్రీకృష్ణ చైతన్య విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ**



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలో శ్రీ కృష్ణ చైతన్య విద్యాసంస్థల 20 వ వార్షికోత్సవ వేడుకలు విద్యాసంస్థల అధినేత కొల్లి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట శ్యాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు నరసరావుపేట ఎంపీ లావు కృష్ణ దేవరాయలు వినుకొండ శ్యాసనసభ్యులు జీవీ ఆంజనేయులు నరసరావుపేట పరిశీలకులు మన్నవ మోహన్ కృష్ణ రాష్ట్ర గ్రంథాలయాల పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు నరసరావుపేట బిజెపి సమన్వయకర్త రంగిశెట్టి రామకృష్ణ టీడీపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ వివిధ హెూదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు 20 సంవత్సరాల సురదీర్ఘమైన శ్రీకృష్ణ చైతన్య విద్యాసంస్థల సేవలను కొల్లి బ్రహ్మయ్యను అభినందించారు ఈ కార్యక్రమానికి హాజరైన నాయకులను శ్రీకృష్ణ చైతన్య విద్యాసంస్థల అధినేత కొల్లి బ్రహ్మయ్య ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు.



## జాతీయస్థాయి ఎడ్లబల ప్రదర్శన పోటీలు ప్రారంభించిన ఎంపీ

- రైతుల ఉత్సాహంతో ఎడ్ల బల ప్రదర్శన పోటీలు
- నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

**మాచవరం మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం మాచవరం మండలం మొర్జంపాడ గ్రామంలో వేంచేస్తున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి 69వ కళ్యాణ మహెూత్సవ సందర్భంగా జాతి స్థాయి ఎడ్ల పరిరక్షణ పోటీలు ఆదివారం నరసరావుపేట పార్లమెంటరీ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలోనే మొర్జంపాడు తిరునాళ్లకు ఒక ప్రత్యేకత ఉందని ఆయన అన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహెూత్సవానికి వేలాది సంఖ్యలో హాజరై తిరుణాల జరుగుతుందని ఆయన అన్నారు. శ్రీ లక్ష్మీనరసింహ సేవా సంఘం కలిసి ఎడ్లబల ప్రదర్శన, ఎడ్ల జత తెచ్చిన రైతులకు ఉచిత భోజనం, అన్ని వసతులు కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. పల్నాడు



జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు దున్నా చెన్నయ్య చౌదరి ఎంపీ శ్రీకృష్ణదే వరాయులును శాలువా కప్పి మెమెంటును అందజేశారు. ఈ కార్యక్రమము లో టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ వున్నమ్మల్లికార్జున రావు, ఎ.నరసింహారావు, టిడిపి మండల కన్వీనర్ బడిగుంచిల వెంకటేశ్వర్లు, గడిపూడి సైదయ్య , గుర్రం రామారావు, గడిపూడి శ్రీకాంత్, సర్పంచులు ఎల్ సాంబశివరావు, యామని రామారావు, మాజీ ఎంపీపీ కత్తి సరోజినీ శ్రీనివాసరావు, రాంబాబు,మహా కూటమి నాయకులు తదితరలు పాల్గొన్నారు.



## యు.ఎస్.ఎస్ ఫార్మా ఎనాలిస్టిక్స్ బ్రాంచ్ ప్రారంభం

**ప్రారంభించిన మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు**

**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్:** మాచర్ల పట్టణానికి చెందిన వంగెవరపు క్రాంతి కుమార్ హైదరాబాదులోని ప్రగతి నగర్ లో ని పారిశ్రామిక వాడలో యు ఎస్ ఎస్ ఫార్మా ఎనాలి స్టిక్స్ సంస్థను స్థాపించారు. ఈ బ్రాంచి ప్రారంభోత్సవానికి మాచర్ల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ఈ ప్రారంభోత్సవానికి యాగంటి మల్లికార్జునరావు హాజరై ముందుగా క్రాంతి కుమార్ కు శుభాకాంక్షలు తెలిపి నూతన బ్రాంచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగాయాగంటి మాట్లాడుతూ మాచర్ల ప్రాంతానికి చెందిన బీఫార్మసీ, ఎం ఫార్మసీ చదివిన నిరుద్యోగ యువతీ యువకులకు ఫార్మాసిటికల్స్ లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. హైదరాబాదులో యాగంటి మల్లికార్జునరావు ని డాక్టర్ కిరణ్ కుమార్, వెంకటస్వామి (బిఆర్ఎస్ పార్టీ ), శ్రీనివాస్( కాంగ్రెస్ లీడర్) మర్యాదపూర్వకంగా కలిశారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | | |
|---|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య)<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్ : 9959426987 | షేక్ లాల్ అహ్మద్<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9676743627 | |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్ : 8897455466 | జి.హిరన్మాయి(కన్నల్)<br>నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి<br>దాచేపల్లి రిపోర్టర్<br>సెల్ : 9963343327 | |
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | వి.లూథర్<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్ : 7799382078 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పొన్నూరు రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 | బి.గురవయ్య<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | రమేష్<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్ : 9493148828 | ఎస్.విజయభాస్కర్<br>గుంటూరు రిపోర్టర్<br>సెల్ : 9440822538 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | నాగరాజు<br>మంగళగిరి టౌన్ రిపోర్టర్<br>సెల్ : 9032258913 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య"<br>ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం.<br>9/1, అరండల్‌పేట, గుంటూరు. |